www.kalamjyothi.com

# కలంజ్యోతి

రేపటి కోసం

శనివారం 25.01.2025

WANTED విలేఖరులు కావలెను





'కలంజ్యోతి' తెలుగు దినపత్రికలో పనిచేసేందుకు జిల్లా స్టాఫర్లు, కంట్రీబ్యూటర్లు కావలెను. తెలుగు భాషపై పూర్తిస్థాయిలో పట్టు.. సమకాలీన రాజకీయాలు, సామాజిక అంశాలపై అవగాహన ఉండి.. రాయగల వారికి 'కలంజ్యోతి' సాదర స్వాగతం పలుకుతోంది.

సెల్ : 9494 009 003

'స్థానిక' పోరుపై యువత గురి 'స్థానిక' సంస్థల ఎన్నికల సందడి మొదలు కానున్నది. ప్రస్తుత పాలకవర్గాల గడువు ముగిసిపోయింది. దీంతో ఎన్నికలు నిర్వహించేందుకు రాష్ట్ర ఎన్నికల సంఘం సమాయత్తమైంది. సన్నాహాలు ప్రారంభించాలని, ప్రిసైడింగ్, పోలింగ్ అధికారులను నియమించాలని కలెక్టర్లను ఆదేశించింది. దీంతో ఆశావహుల్లో సరికొత్త ఉత్సాహం నెలకొన్నది. 'పంచాయతీ' బరిలోకి దిగేందుకు యువత ఆసక్తి చూపుతున్నది. పోటీ కోసం యువ నాయకత్వం రంగం సిద్ధం చేసుకుంటున్నది. ఒకవైపు, ప్రజల్లో ఉంటూ, వారి సమస్యల పరిష్కారానికి యువ నాయకులు చొరవ చూపుతున్నారు. మరోవైపు, గ్రామంలోని ముఖ్య నాయకులను కలుస్తూ వారి ఆశీస్సులు పొందేందుకు యత్నిస్తున్నారు. రిజర్వేషన్లు అనుకూలిస్తే సర్పంచ్ స్థానాన్ని కైవసం చేసుకునేందుకు ఆశావహులు ఏర్పాట్లు చేసుకుంటున్నారు.

– కలంజ్యోతి ప్రతినిధి




# స్థానిక పోరుపై యువత గురి

- ముగిసిన జీపీ పాలకవర్గాల గడువు
- గ్రామాల్లో పంచాయతీ ఎన్నికల సందడి
- పంచాయతీ కుర్చీపై కన్నేసిన యువకులు
- సేవా కార్యక్రమాలపై దృష్టి
- ప్రజల్లో మంచి పేరు తెచ్చుకునేందుకు తహతహ

2లో

సర్పంచ్‌గా పోటీ చేసేందుకు ఆసక్తి

# నిర్లక్ష్యం వహిస్తే ఇంటికే!



మంత్రి సీతక్క హెచ్చరిక

5లో

# మాజీ సర్పంచ్ ఆత్మహత్యాయత్నం

కలంజ్యోతి, జగిత్యాల : జగిత్యాల జిల్లా మల్లాపూర్ మండలం మొగిలిపేట గ్రామసభలో తాజా మాజీ సర్పంచ్ నాగరాజు పెట్రోల్ పోసుకొని ఆత్మహత్యాయత్నానికి ప్రయత్నించాడు. పెండింగ్ బిల్లుల అంశమే ఇందుకు కారణమని తెలుస్తోంది. దాదాపురూ.20 లక్షలకు పైగా బిల్లులు పెండింగ్‌లో ఉన్నాయని, అలాగే కాంగ్రెస్ పార్టీ నాయకులకు మాత్రమే ప్రభుత్వ సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నారని ఆరోపించారు. పెండింగ్‌లో ఉన్న బిల్లులు మంజూరు చేయాలని నాగరాజు ఆరోపిస్తూ పెట్రోల్ పోసుకునట్లు స్థానిక నాయకులు చర్చించుకుంటున్నారు.





## అర్హులందరికీ సంక్షేమ పథకాలు

**కలంజ్యోతి, కొడిమ్యాల :** అర్హులందరికి సంక్షేమ పథకాలు అందజేయాలని బీజేపీ మండల శాఖ అధ్యక్షుడు బండ నర్సింహారెడ్డి అన్నారు. శుక్రవారం మండ ల కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం గ్రామస భల పేరున కాలయాపన చేయడం తప్ప ఎన్నికల్లో ఇచ్చిన హామీలకు కట్టుబడి ముందుకెళ్లడం లేదని విమర్శించారు.ఎన్నికల్లో హామీ ఇచ్చిన ఆరుగ్యారంటీలు చిత్తశుద్ధితో అమలు చేయకుండా ప్రజాపాలన, గ్రామసభ లంటూ ప్రజల దృష్టిని మరల్చేందుకే ప్రభుత్వం ప్రయత్నిస్తుందని ఇప్పటికైనా అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందజేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.



## కార్యకర్తలకు అండగా ఉంటాం

### ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం

**కలంజ్యోతి, కొడిమ్యాల :** కాంగ్రెస్ పార్టీ కోసం పనిచేస్తున్న కార్యకర్తలకు అండగా ఉంటామని ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం అన్నాడు.మండలంలోని కొనాపూర్ గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ కార్యకర్త దుమాల నర్సయ్యకు ప్రమాదశాత్తు కాలు విరుగగా విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే శుక్రవారం తన ఇంటికి వెళ్లి పరామర్శించి అండగా ఉంటానని హామీ ఇచ్చాడు.ఆయన వెంట నాయకులు చిలివేరి నారాయణ, మహిపాల్ రెడ్డి, ముత్యం శంకర్, గోల్కొండ రాజు తదితరులున్నారు.



## ఆరు గ్రామాల్లో గ్రామ సభలు

### అసంతృప్తి వ్యక్తం చేసిన మహిళలు

**కలంజ్యోతి, మల్యాల :** మల్యాల మండలంలో శుక్రవారం ఆరు గ్రామాలు మల్యాల, తాటిపల్లి, ముత్యంపేట, పోతారం, రాజారం, గొల్లపల్లెలో అధికారులు ప్రజాపాలన గ్రామ సభలు నిర్వహించారు. ఈ సందర్భంగా 1950 దరఖాస్తులు వచ్చినట్లు అధికారులు తెలిపారు. మల్యాల, ముత్యంపేట గ్రామ సభలో అర్హుల జాబితాలో పేరు లేని చాలా మంది మహిళలు అసంతృప్తి వ్యక్తం చేశారు. అధికారులను ప్రశ్నిస్తే పొంతన లేని సమాధానం చెబుతున్నారని మల్యాల లో పలువురు మహిళలు తెలిపారు. ఎలిజిబుల్ కానీ చాలా మంది పేర్లు లిస్ట్ లో ఉన్నాయని పలువురు ఆరోపించారు. ఇది ఫైనల్ లిస్ట్ కాదని ఇందిరమ్మ కమిటీ నిర్ణయం తదుపరి ఇంకో జాబితా ఉంటుందని మల్యాల కార్యదర్శి శ్రీకాంత్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ మునీందర్, ఎంపీడీవో స్వాతి, డీటి నితా, ఎంపీఓ ప్రవీణ్, ఆర్ఐలు, ఆయా పంచాయితీ కార్యదర్శులు పాల్గొన్నారు.

# స్థానిక పోరుపై యువత గురి

మొదటిపేజీ తరువాయి






**యువత ఉత్సాహం..**

రాజకీయాలంటే పెద్దగా ఆసక్తి చూపని యువత ధోరణిలో ప్రస్తుతం మార్పు ప్రస్ఫుటంగా కనిపిస్తున్నది. రాజకీయాల్లోకి రావడానికి మక్కువ చూపుతున్నది. అందుకు పంచాయతీ ఎన్నికలను అవకాశంగా మలుచుకోవాలని ఎంతో మంది యువకులు భావిస్తున్నారు. అటు రాజకీయ హోదాను అనుభవించేందుకు, అదే సమయంలో ఇటు ప్రజా సేవ చేయొచ్చన్న ఆలోచనతో చాలా మంది యువ నేతలు పంచాయతీ ఎన్నికలకు సన్నద్ధమవుతున్నారు. ఊరిలో అధికారం చెలాయించవచ్చనే భావనతో ఎంతో మంది సర్పంచ్ పీఠంపై కన్నేశారు. దీంతో వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో యువకులదే హవా స్పష్టంగా కనిపించే అవకాశముంది. ఈ నేపథ్యంలో స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణకు ఈసీ ఇప్పటికే సన్నాహాలు ప్రారంభించింది. ప్రిసైడింగ్, పోలింగ్ అధికారులను నియమించాలని ఆదేశించింది. ఓటరు జాబితాల రూపకల్పన, పోలింగ్ కేంద్రాల గుర్తింపు తదితర పనుల్లో యంత్రాంగం నిమగ్నమైంది. దీంతో వచ్చే ఎన్నికల్లో సగానికంటే ఎక్కువ స్థానాల్లో యువ నాయకత్వమే బరిలోకి దిగే అవకాశం కనిపిస్తున్నది. మరోవైపు, రిజర్వేషన్ల ఖరారుపైనా ఆశావహుల్లో అంతులేని ఉత్కంఠ కనిపిస్తున్నది.

**ఆసక్తి.. ఆందోళన**

పోటీకి ఆసక్తి చూపుతున్న యువకులు ఇప్పటికే కదనరంగంలోకి దూకేశారు. నిత్యం జనంలో ఉంటూ ప్రజా సమస్యల పరిష్కారంపై దృష్టి సారించారు. ప్రజల్లో గుర్తింపు పొందేందుకు శతవిధాలుగా ప్రయత్నిస్తున్నారు. మరోవైపు, పల్లెల్లోని సీనియర్ నాయకులు, మాజీ సర్పంచులు, ఓటర్లను ప్రభావితం చేసే నేతలను కలుస్తున్నారు. కానీ, ఎక్కడా తమ మనస్సులో మాట బయట పెట్టడం లేదు. రిజర్వేషన్ తమకు అనుకూలిస్తుందో, లేదోనని ఆశావహులను ఆందోళనకు గురిచేస్తుండడమే అందుకు కారణం. రిజర్వేషన్ కలిసొస్తే అప్పుడు నేరుగా రంగంలోకి దిగాలని భావిస్తున్నారు.

**ఖరారు కాని రిజర్వేషన్లు..**

స్థానిక సంస్థల ఎన్నికలకు సంబంధించి ప్రభుత్వం రిజర్వేషన్లపై నిర్ణయం తీసుకోవాల్సి ఉంది. రాష్ట్రంలో ప్రభుత్వం మారిన తరుణంలో ఎలాంటి నిర్ణయం తీసుకుంటుందనే దానిపై అందరిలో ఉత్కంఠ నెలకొంది. గతంలో కేసీఆర్ ప్రభుత్వం రిజర్వేషన్లను పదేండ్ల పాటు కొనసాగిస్తూ చట్టం చేసింది. అంటే ఒక గ్రా మంలో రెండు పర్యాయాలు నిర్వహిం చే సర్పంచ్ ఎన్నికలకు ఒకే రిజర్వేషన్ వర్తిస్తుందన్న మాట. కేసీఆర్ ప్రభు త్వం తీసుకొచ్చిన చట్టం ప్రకారం.. 2019 ఎన్నికల్లో నిర్ణయించిన రిజర్వేషన్లనే ఈసారి కొనసాగించాల్సి ఉం టుంది. అయితే, కొత్తగా కొలువుదీరిన ప్రభుత్వం దాన్ని కొనసాగిస్తుందా.. లేదా కొత్తగా రిజర్వేషన్లు ప్రకటిస్తుం దా? అన్నది ఆశావాహులను ఆందోళనకు గురి చేస్తున్నది. స్థానిక సంస్థల్లో మహిళలకు 50 శాతం సీట్లు కేటాయించారు. అలాగే, సామాజిక వర్గాల వారీగా రిజర్వేషన్లు కేటాయిస్తుండడంతో యువ నాయకులు ఎటూ తేల్చులేక పోతున్నారు. పోటీకి ఆసక్తి ఉన్నా తమ మనసులోని మాటను బయట పెట్టడం లేదు. అవకాశమొస్తే మాత్రం బరిలోకి దిగి అదృష్టాన్ని పరీక్షించుకోవాలని భావిస్తున్నారు.

# పేదోడి అండ కాంగ్రెస్ జెండా : పెండం

**కలంజ్యోతి, నర్సంపేట :** అర్హులైన ప్రతి పేదవాడికి అండగా కాంగ్రెస్ ప్రజా పాలన నిలుస్తుందని స్థానిక కౌన్సిలర్ శ్రీమతి శ్రీ పెండెం లక్ష్మీ రామానంద్ గారు అన్నారు ఈ సందర్భంగా 19వ వార్డు కౌన్సిలర్ లక్ష్మీరామానంద్ గారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఈనెల 26 నుండి ప్రతిష్టాత్మకంగా అమలు చేయనున్న ఇందిరమ్మ ఇల్లు ,రేషన్ కార్డులు ,రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికి లబ్ది జరుగుతుంది. ప్రభుత్వం ఇచ్చిన మాట ప్రకారం ప్రజా సంక్షేమ పథకాలు అందిస్తుంది అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందుతాయని అన్నారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలు రెండు లక్షల వరకు రుణమాఫీ, 200 యూనిట్ల ఉచిత విద్యుత్, మహిళల ఉచిత ఆర్టీసీ ప్రయాణం, గ్యాస్ సిలిండర్ రూ.500 కి అందిస్తున్నామన్నారు. త్వరలోనే ఇందిరమ్మ ఇండ్లు, కొత్త రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రైతు భరోసా పథకాలను కూడా అర్హులైన ప్రతి కుటుంబానికి అందిస్తామని అన్నారు ఈ కార్యక్రమంలో వార్డు ఆఫీసర్ స్రవంతి ఆర్పీ చింతల మౌనిక, టీపీఎస్ సంధ్యారాణి, మాజీ మార్కెట్ చైర్మన్ ఎర్ర యాకు రెడ్డి, మార్కెట్ డైరెక్టర్ కొల్లూరి మధుకర్ ,మాజీ వార్డు సభ్యులు పేరం బాబురావు, వార్డు యూత్ అధ్యక్షులు కొండి రాజేష్, కొలువుల స్వామి, అందే రంజిత్, కొలువుల పవన్, కొలువుల శివ తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.





## కేంద్ర మంత్రిని కలిసిన నాయకులు

**కలంజ్యోతి, మల్యాల :** కేంద్ర ప్రభుత్వ నిధులతో చేపట్టిన కరీంనగర్ స్మార్ట్ సిటీ డెవలప్మెంట్ ప్రారంభోత్సవానికి వచ్చిన కేంద్ర అర్బన్ డెవలప్మెంట్ మంత్రి మనోహర్ లాల్ కట్టర్ ను శుక్రవారం మల్యాల మండల బిజెపి నాయకులు మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా మంత్రికి కొండగట్టు శ్రీ ఆంజనేయస్వామి చిత్రపటం, ప్రసాదం అందజేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి మల్యాల మండలాధ్యక్షుడు గాజుల మల్లేశం, కిల్లేటి రమేష్, బొబ్బిలి వెంకటస్వామి యాదవ్, పిల్లి రాజశేఖర్, నీలం రవి, కర్బ్యాజ చక్రం గౌడ్, జవ్వాజి రాజ్ కుమార్ పాల్గొన్నారు.

## బాలికలు కుటుంబాలకు
# వెలుగులు నింపే దీపాలు

### నిర్మల్ కలెక్టర్ అభిలాష



**కలంజ్యోతి, నిర్మల్ :** బాలికలు జీవితంలో ఉన్నత స్థితిలో నిలిచేందుకు చిన్నతనం నుంచే బాటలు వేసుకోవాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ కోరారు. రాంనగర్ గిరిజన బాలికల ఆశ్రమ పాఠశాలలో మహిళా, శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో జాతీయ బాలిక దినోత్సవాన్ని శుక్రవారం ఘనంగా నిర్వహించారు. స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్, అధికారులతో కలిసి కలెక్టర్ జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జాతీయ బాలికా దినోత్సవం ప్రతి ఏటా జనవరి 24న జరుపుకుంటామన్నారు. ఈ ప్రత్యేకమైన రోజు సమాజానికి బాలికల పాత్ర ఎంత ముఖ్యమైందో గుర్తు చేస్తుందని తెలిపారు. బాలికలు కుటుంబాలకు వెలుగులు నింపే దీపాలని, వారి ప్రతిభ, కృషి దేశ అభివృద్ధికి తోడ్పడుతుందన్నారు. బాలికలకు సరైన విద్యావకాశాలు కల్పించడం ప్రతి ఒక్కరి బాధ్యతని, వారిని కేవలం కుటుంబానికి పరిమితం కాకుండా, సమాజ నిర్మాణంలో వారి పాత్రను గుర్తించడం మనందరి కర్తవ్యమన్నారు. ఒక బాలిక చదువుకుంటే ఒక్క కుటుంబమే కాకుండా ఒక సమాజం విద్యావంతం అవుతుందన్నారు. ప్రభుత్వం మహిళల సాధికారత కోసం బేటీ బచావో, బేటీ పడావో, సుకన్య సమృద్ధి యోజన వంటి పథకాలను అమలు చేస్తోందని తెలిపారు. బాలికలకు ఇప్పటినుంచే ఉన్నత ఆశయాన్ని నిర్దేశించుకొని దాన్ని సాధించేందుకు అనుగుణంగా కృషి చేయాలని తెలిపారు. క్రమశిక్షణతో ఉంటూ చదువుతో పాటు ఇతర రంగాల్లో రాణించాలని బాలిక విద్య ఆవశ్యకతను వివరించారు. దేశాభివృద్ధి ఆడపిల్లల చదువుతో ముడిపడి ఉందని తెలిపారు. విద్యతో పాటుగా పరిశుభ్రంగా ఉంటూ ఆరోగ్యంగా ఉండాలన్నారు. సమాజంలో ఎటువంటి ఇబ్బందులు ఎదురైనా 1098 టోల్ ఫ్రీ నంబరును సంప్రదించాలని సూచించారు. జాతీయ బాలిక దినోత్సవాన్ని పురస్కరించుకొని పాఠశాలలో నిర్వహించిన వివిధ పోటీల్లో ఉత్తమ ప్రదర్శన కనబరిచిన విద్యార్థులకు బహుమతులు అందజేసి అభినందించారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఏర్పాటు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. ఈ కార్యక్రమంలో డిఈఓ పి. రామారావు, డిటిడిఓ అంబాజి, మెప్మా పిడి సుభాష్, నిర్మల్ పట్టణ ఎంఈవో నాగేశ్వర్ రావు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు తుకారాం, మిషన్ శక్తి సమన్వయకర్త సవిత, సీడబ్ల్యూసీ ఛైర్మెన్ వాహీద్, సిడిపివోలు, ఇతర అధికారులు, ఆయా పాఠశాలల విద్యార్థులు, ఉపాధ్యాయులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## పలుగు పోచమ్మ తల్లి ఆలయాన్ని అభివృద్ధి చేస్తా

### ఆలయ కమిటీ చైర్మన్ మల్లేశం గౌడ్



**కలంజ్యోతి. నర్సాపూర్ :** నర్సాపూర్ నియోజకవర్గంలోని హత్నూర మండల పరిధిలోని షేర్ ఖాన్ పల్లి పలుగు పోచమ్మ తల్లి ఆలయ కమిటీ చైర్మన్ మల్లేశం గౌడ్ మాట్లాడుతూ హత్నూర మండలంలోని పేరుగాంచిన పలువు పోచమ్మ తల్లి ఆలయాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తానని ఆయన అన్నారు. తనకు చైర్మన్ పదవికి సహకరించినందుకు నర్సాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ఆవుల రాజిరెడ్డికి, ఆంజనేయులు గౌడ్ కి, గ్రామస్తులకు, నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు.




## ఉన్నత ఉద్యోగ నైపుణ్యాలకు
# శిక్షణనిచ్చేదే ఉన్నతి

**కలంజ్యోతి, జగిత్యాల :** ప్రభుత్వ డిగ్రీ కళాశాల అటానమస్ టిఎస్కె సి ఆధ్వర్యంలో ఉన్నతి సంస్థ ద్వారా అందించబడే ఉద్యోగ నైపుణ్యాల ఓరియంటేషన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఇందులో భాగంగా సంస్థ ట్రైనర్ జి సౌమ్య విద్యార్థులకు ఉన్నతి సంస్థ ద్వారా ఇచ్చే 30 రోజుల శిక్షణ గురించి వివరించారు. కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ కల్వకుంట్ల రామకృష్ణ మాట్లాడుతూ ..ఉచితంగా అందించే ఈ సదవకాశాన్ని విద్యార్థులు వినియోగించుకుని అభివృద్ధి పథంలో సాగాలన్నారు. ఈ కార్యక్రమంను టి ఎస్ కె సి కో ఆర్డినేటర్ జి.నీరజ మెంటార్ జి.తిరుపతి పర్యవేక్షణలో కొనసాగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జి ప్రిన్సిపాల్ ప్రమోద్ కుమార్, వాసవి, శ్రీలత,వరప్రసాద్, రామ్ చంద్రం, మల్లికార్జున్,జమున, విద్యార్థినులు పాల్గొన్నారు.

# అభివృద్దే ధ్యేయంగా పనిచేస్తున్నాం

### ఎమ్మెల్యే సంజయ్ కుమార్

### పార్టీలకు అతీతంగా పట్టణాన్ని అభివృద్ధి చేశాం : ఆడువాల జ్యోతి లక్ష్మణ్



**కలంజ్యోతి, జగిత్యాల :** అభివృద్దే ధ్యేయంగా పనిచేస్తున్నామని ఎమ్మెల్యే సంజయ్ కుమార్ అన్నారు. మున్సిపల్ పరిధిలో పార్టీలు ఏవైనా గత సంవత్సర కాలంగా ప్రజల కోసం పనిచేసి జగిత్యాల మున్సిపల్ చైర్ పర్సన్ గా గౌరవాన్ని పెంచారని ఆడువాల జ్యోతి లక్ష్మణ్ ను అన్నారు. మున్సిపల్ పాలకవర్గ పదవి కాలం ఈ నెల 26తో ముగుస్తున్న సందర్భంగా.. శుక్రవారం టౌన్ హల్ ప్రాంగణంలో జరిగిన పురపాలక సంఘం ఆధ్వర్యంలో మున్సిపల్ కౌన్సిల్ మరియు కో ఆప్షన్ సభ్యుల ఆత్మీయ సమావేశానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే సంజయ్ కుమార్, అదనపు కలెక్టర్ గౌతమ్ రెడ్డి హాజరైయ్యారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే సంజయ్ కుమార్ మాట్లాడుతూ రాజకీయాల్లో పదవులు వస్తుంటాయి పోతుంటాయి జగిత్యాల అభివృద్ధి శాశ్వతంగా నిలిచిపోతుందని పేర్కొన్నారు. ఇప్పటికే జగిత్యాలను స్మార్ట్ సిటీ , అమృత్ సిటీ కింద చేర్చాలని పలువురి రాష్ట్ర ముఖ్యమంత్రితో పాటు కేంద్ర మంత్రులను వినతి పత్రం అందజేశామన్నారు. అనంతరం మున్సిపల్ చైర్ పర్సన్ ఆడువాల జ్యోతి లక్ష్మణ్ మాట్లాడుతూ గత 8 నెలల క్రితం నాకు చైర్పర్సన్ గా అవకాశం కల్పించిన అప్పటినుండి చిత్తశుద్ధితో పని చేశామని, నిధులు కేటాయింపులో ఎలాంటి తారతమ్యం లేకుండా పార్టీ లకు అతీతంగా జగిత్యాల పట్టణ అభివృ ద్ధియే ఎజెండాగా అందరూ పనిచేశారని కౌన్సిల్ సభ్యులను అభినందించారు. కార్యక్రమంలో , అదన పు కలెక్టర్ గౌతమ్ రెడ్డి, వైస్ చైర్మన్ గోలి శ్రీనివాస్, కమిషనర్ చిరంజీవి, కౌన్సిలర్ లు, కో ఆప్షన్ సభ్యులు,మున్సిపల్ అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.





## సీఎంఆర్ఎఫ్ చెక్కుల అందజేత

**కలంజ్యోతి, చెన్నారావుపేట :** చెన్నారావుపేట మండలం పాపయ్యపేట గ్రామానికి చెందిన మేడి వీరమ్మకు సీఎం సహాయ నిధి నుంచి రూ.60వేలు మంజూరైంది. దీంతో వరంగల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యదర్శి మొగిలి వెంకటరెడ్డి శుక్రవారం అందజేశారు. కార్యక్రమంలో పాపయ్య పేట కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షుడు కంచ ప్రభాకర్, ఉప్పరి వీరస్వామి ,ఎస్సీ సెల్ జిల్లా నాయకుడు కన్నం సందీప్, తాళ్ల సమ్మయ్య, మేడి సంతోష్, కుండే భద్రయ్య, అబ్బదాసి యాకయ్య, మూడు వీరస్వామి, కన్నం కుమార్, మేడి సాయి, వినోద్, మహేందర్ కంచా అశోక్, కొమురయ్య, మేడి రాము, నాయకులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్సీని కలిసిన డీఈ

**కలంజ్యోతి, జగిత్యాల :** కరీంనగర్ పట్టభద్రుల ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి ని వారి నివాసం ఇందిరా భవన్ లో శుక్రవారం జగిత్యాల మున్సిపల్ డిప్యూటీ ఇంజనీర్ నాగేశ్వర రావు మర్యాదపూర్వకంగా కలిశారు. ఎమ్మెల్సీకి డీఈ నాగేశ్వరరావు పూలబోకు అందించగా, వారికి జీవన్ రెడ్డి శుభాకాంక్షలు తెలిపారు.



## ఎన్నికల కోసమే గ్రామసభలు

**కలంజ్యోతి, మల్యాల :** స్థానిక సంస్థల ఎన్నికల్లో లబ్ది కోసమే కాంగ్రెస్ ప్రభుత్వం గ్రామ సభలు నిర్వహిస్తోందని బీజేపీ జిల్లా ఉపాధ్యక్షుడు బింగి వేణు ఆరోపించారు. శుక్రవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఆయా పథకాలకు ప్రజా పాలనలో దరఖాస్తులు స్వీకరించిన ప్రభుత్వం మళ్ళీ చేసుకోమనడం విడ్డూరంగ ఉందన్నారు. స్పష్టమైన అర్హుల జాబితా ప్రకటించకుండా మళ్ళీ దరఖాస్తుల పేరా కాలయాపన చేస్తుందని, లోకల్ ఎన్నికల ముందే లిస్ట్ ప్రకటించాలని డిమాండ్ చేశారు. ఈ రోజు చాలా మంది అర్హులైన మహిళలు అసంతృప్తి, ఆవేదన వ్యక్తం చేస్తున్నారని పేర్కొన్నారు.





## ప్రమాదవశాత్తు కాల్వలో పడిన రైతు కాపాడిన రెస్క్యూ టీమ్

**కలంజ్యోతి, జగిత్యాల :** రూరల్ మండలం ధరూర్ గ్రామానికి చెందిన రైతు అంజయ్య ప్రమాదవశాత్తు కెనాల్లో పడిపోయాడు. పూర్తి వివరాలకు వెళ్తే అంజయ్య సాగునీటి కోసం బిగించిన కెనాల్లో పైపులైన్ మోటార్ మరమ్మత్తు కోసం ప్రయత్నిస్తూ ధరూర్ కెనాల్ లో రైతు అంజయ్య పడిపోగా, గమనించిన చుట్టుపక్కల రైతులు , స్థానికులు కాపాడే ప్రయత్నం చేశారు. అయితే అప్పటికే తీవ్రంగా గాయపడిన అంజయ్యను బయటకు తీయడం కష్టంగా మారింది. వెంటనే రెస్క్యూ టీంకు సమాచారం అందించగా స్పందించిన అధికారులు అరగంటకు పైగా శ్రమించి అంజయ్యను కాపాడారు. అంబులెన్స్ లో చికిత్స నిమిత్తం జగిత్యాల ఆస్పత్రికి తరలించారు.

# పేదల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

## ఎమ్మెల్యే సంజయ్ కుమార్

**కలంజ్యోతి, జగిత్యాల :** పేద ప్రజల సంక్షేమమే ధ్యేయంగా కాంగ్రెస్ ప్రభుత్వం పనిచేస్తుందని ఎమ్మెల్యే సంజయ్ కుమార్ అన్నారు. జిల్లా కేంద్రంలోని 47వ వార్డులో 30లక్షలతో, 48వ వార్డులో 40 లక్షలతో అభివృద్ధి పనులకు జగిత్యాల ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్ ,మున్సిపల్ చైర్ పర్సన్ ఆడువాల జ్యోతి లక్ష్మణ్ కలిసి భూమి పూజ చేశారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ .. జగిత్యాల టిఆర్ నగర్లో 70 లక్షలతో అభివృద్ధి పనులకు భూమి పూజ చేశారు. వార్డులో త్రాగునీటి కోసం గతంలో రెండు ట్యాంక్ లు నిర్మాణం చేపట్టామని, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సహకారంతో రూ.38 కోట్లు మంజూరు చేయగా డబల్ బెడ్ రూమ్ ఇండ్లలో నీటి వసతికి కోసం నిదులు, మౌలిక సదుపాయాల కల్పన పనులు జరుగుతున్నాయి. వెనకబడిన టీఆర్ నగర్ ప్రాంతాన్ని మున్సిపల్ లో కలపడం ద్వారా వేగంగా అభివృద్ధి చేదుతుందన్నారు. మన బస్తీ మన బడి కార్యక్రమంలో రూ.1 కోటి పైగా నిధులు మంజూరు అయ్యాయని జీఓ 58 కింద 116 మందికి ఇళ్ళ పట్టాలు పంపిణీ చేశాన్నారు. టీఆర్ నగర్లో 250 మందికి డబల్ బెడ్ రూం ఇండ్ల మంజూరు. మున్సిపల్ చైర్ పర్సన్ మాట్లాడుతూ.. పేద ప్రజల సంక్షేమం, అభివృద్ధి కోసం ఇచ్చిన హామీలను అమలుపరిచే దిశగా తమ ప్రభు త్వం ముందుకెళ్తున్నట్లు తెలిపారు. దీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్న పనులకు ప్రభుత్వం నుంచి నిధులు మంజూరు అయ్యాయని, మౌళిక వసతుల కల్పనకు అధిక ప్రాధాన్యత ఇస్తామన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ గోలి శ్రీనివాస్, మాజీ మున్సిపల్ చైర్మన్ గిరి నాగభూషణం, స్థానిక కౌన్సిలర్ లు చాంద్ పాషా, దేవేందర్ నాయక్, ఏఈ శరన్, వార్డు నాయకులు, మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



### ఫారెస్ట్ అర్బన్ పార్క్ ప్రారంభం

జగిత్యాల ఫారెస్ట్ అర్బన్ పార్క్ ను ఎమ్మెల్యే సంజయ్ కుమార్ , జిల్లా కలెక్టర్ బి,సత్య ప్రసాద్ మున్సిపల్ చైర్ పర్సన్ ఆడువాల జ్యోతి లక్ష్మణ్ కలిసి ప్రారంభించారు.శుక్రవారం జగిత్యాల రూరల్ మండలంలోని అంబరి పేట్ గ్రామాల్లో అర్బన్ పార్క్ లో ఎమ్మెల్యే అధికారులతో కలిసి పార్కులో మొక్కను నాటి వాటర్ ప్లాంటేషన్ చేశారు. కార్యక్రమంలో, జిల్లా ఫారెస్ట్ అధికారి , ఆర్డీవో మధు సుధన్ , డీపీఓ, మదన్మోహన్, ఎంపీడీవో, ఫారెస్ట్ అధికారులు, పాల్గొన్నారు.

### కేంద్ర మంత్రులను కలిసిన సంజయ్

కరీంనగర్ స్మార్ట్ సిటీ, 24 గంటల తాగునీటి పథకం ప్రారంభానికి విచ్చేసిన కేంద్ర పట్టణాభివృద్ధి శాఖ మంత్రి మనోహర్ లాల్ కట్టర్ ను ఆర్ అండ్ బి ఆర్బి గెస్ట్ హౌస్ జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్ కుమార్ కలిసి పుష్ప గుచ్చం అందజేసి జగిత్యాల పట్టణ అభివృద్ధి పనులు కోసం వినతి పత్రాన్ని అందజేశారు.





## బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడిగా నారాయణగౌడ్

**కలంజ్యోతి, నిర్మల్ :** జాతీయ బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షునిగా పొన్నం నారాయణ గౌడ్‌ను నియమిస్తున్నట్లు జాతీయ అధ్యక్షులు ఆర్.కృష్ణయ్య శుక్రవారం నియామకపత్రాన్ని అందజేశారు. జిల్లా అధ్యక్షునిగా ఎన్నికైన నారాయణ గౌడ్ మాట్లాడుతూ జిల్లాలో బీసీలను ఐక్యం చేసి బీసీల సమస్యల పరిష్కారం కొరకు పూర్తిగా కృషి చేస్తామని, తనపై నమ్మకం ఉంచి జిల్లా అధ్యక్షునిగా ఎన్నుకున్నందుకు ఆర్.కృష్ణయ్యకు ధన్యవాదాలు తెలిపారు. జిల్లావ్యాప్తంగా బీసీలను ఐక్యం చేసేందుకు కృషి చేస్తానని నారాయణ గౌడ్ అన్నారు. గ్రామాల వారీగా సమావేశాలు నిర్వహిస్తూ బీసీలను సంఘటిత పరిచి రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో ఎక్కువ సంఖ్యలో బీసీలు గెలుపొందే విధంగా కృషి చేస్తానని అన్నారు. రాజకీయాలకతీతంగా బీసీలు ఐక్యం కావాల్సిన అవసరం ఎంతైనా ఉందని అన్నారు.

## అభివృద్ధి పనులు ప్రారంభం

**కలంజ్యోతి, మల్యాల :** మల్యాల మండలంలో శుక్రవారం ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం విస్తృతంగా పర్యటించారు. రామన్నపేట గ్రామంలో సిసి రోడ్, గొల్లపల్లెలో అంగన్వాడి బిల్లింగ్, సిసి రోడ్, తాటిపల్లి బాలికల గురుకుల పాఠశాల ప్రహరీ నిర్మాణ పనులకు ఎమ్మెల్యే శంకుస్థాపన చేశారు. అలాగే మల్యాలలో నూతన సింగిల్ భవనం ప్రారంభించారు. అనంతరం 30 మంది లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మి, షాది ముబారక్, 29 మంది లబ్ధిదారులకు సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ చేశారు. ఇది ఇలా ఉండగా, రామన్నపేటలో పలువురు నాయకులు అసంతృప్తితో ఎమ్మెల్యే ప్రోగ్రాం ను బైకట్ చేసినట్లు తెలిసింది. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ మునీందర్, ఎంపీడీవో స్వాతి, కాంగ్రెస్ నాయకులు ముత్యపు శంకర్ గౌడ్, దొంగ ఆనందరెడ్డి, దారం ఆదిరెడ్డి, బత్తిని శ్రీనివాస్ గౌడ్, శనిగారపు తిరుపతి, మ్యాక లక్ష్మణ్, అల్లూరి రాజేశ్వర్ రెడ్డి, వీరబత్తిని ప్రతాప్, శనిగారపు తిరుపతి, కాటిపల్లి శ్రీనివాస్ రెడ్డి, నేరెళ్ల సతీష్ రెడ్డి, కంచర్ల లక్ష్మణ చారి, నక్క అనిల్, కటకం వినయ్, తాళ్ళ హరినాథ్, తదితరులు పాల్గొన్నారు.



# నిర్లక్ష్యం వహిస్తే ఇంటికే!

## అధికారులకు మంత్రి సీతక్క హెచ్చరిక

**కలంజ్యోతి, హైదరాబాద్ :** ప్రజా సంక్షేమ, అభివృద్ధి పథకాల అమలులో నిర్లక్ష్యంగా వ్యవహరించి ప్రభుత్వానికి చెడ్డపేరు తెస్తే కఠిన చర్య లు తీసుకుంటామని రాష్ట్ర పంచాయతీ రాజ్ ,గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి సీతక్క స్పష్టం చేశారు. సస్పెన్షన్ తో పాటు అవసరమైతే సర్వీస్ నుంచి తొలగిస్తామని ప్రకటించారు. శుక్రవారం పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి శాఖలో ఉద్యోగుల ఆన్లైన్ గ్రీవెన్స్ సమావేశానికి వర్చువల్ గా హాజరయ్యారు. అధికార మదంతో ఇష్టం



వచ్చినట్టుగా నిర్ణయాలు తీసుకొని వాటిని ప్రభుత్వం పై రుద్దితే చర్యలు తప్పవన్నారు. పొరపాటు దొర్లితే సరిదిద్దుకోవాలని సూచించారు. పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖల్లో ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి వినూత్న పద్ధతిని అవలంబిస్తున్నామని తెలిపారు.వ్యక్తిగతంగా మీరు సచివాలయం చుట్టూ తిరగకుండానే సమస్యలు పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. శాఖ స్థాయిలో తీసుకోవాల్సిన నిర్ణయాలు తక్షణం తీసుకుంటామని చెప్పారు. మంత్రి వర్గం, పైస్థాయిలో పరిష్కారం కావాల్సిన సమస్యలను నివేదించి పరిష్కారానికి కృషి చేస్తామని హామీ ఇచ్చారు. అయితే కొందరు అధికారులు అనాలోచితంగా, విచక్షణ మానవత్వం లేకుండా వ్యవహరిస్తున్నారని మండిపడ్డారు. మంచిర్యాలలో వృద్ధురాలి పింఛన్ తొలగించిన విషయాన్ని సీతక్క ప్రస్తావించారు.

# వామ్మో ఇన్ని అకౌంట్లా?

ప్రయాగ్ రాజ్ మహా కుంభమేళాలో మెరిసిన నాచురల్ బ్యూటీ మోనాలిసా భోంస్లే కు క్రేజ్ విపరీతంగా పెరిగిపోయింది. నీలిరంగు కళ్లతో కుంభమేళాలో పూసలమ్ముతూ కనిపించిన ఆమెను చూసిన ప్రతి ఒక్కరూ ఆశ్చర్యపోయారు. ఇంత అందం హీరోయిన్లకు కూడా ఉండదని అభిప్రాయం వ్యక్తం చేశారు. అంతలా ఆమె ఓవర్ నైట్ స్టార్‌గా ఎదిగిపోయారు. దీంతో మోనాలిసాకు ఫ్యాన్ ఫాలోయింగ్ విపరీతంగా పెరిగిపోయింది. ఆమె డీపీలతో ఫేస్ బుక్, ట్విట్టర్, ఇన్ స్టాలో ఖాతాలు ఓపెన్ చేసి మరీ తమ అభిప్రాయాలను పంచుకుంటున్నారు. అయితే ఈ తేనె కళ్ల సుందరికి తెలుగు వాళ్లు కూడా మంత్రముగ్దులయ్యారు. ఏపీ, తెలంగాణలో కూడా ఆమెకు ఫ్యాన్స్ భారీగా పెరిగారు. ఈ ట్రెండీ గాళ్ పేరుతో సోషల్ మీడియాలో వందల కొద్ది అకౌంట్లను ఓపెన్ చేశారు. అంతేకాదు ఆ అకౌంట్లన్నింటిని జోడించి పవన్ కల్యాణ్ నటించిన అత్తారింటికి దారిది సినిమాలోని మోనాలిసా చిత్రం పాటను మ్యాచ్ చేసి ఆ వీడియోను సోషల్ మీడియాలో షేర్ చేశారు. దీంతో ఈ వీడియో ఇప్పుడు వైరల్‌గా మారింది. ఈ వీడియో చూసిన నెటిజన్లు ట్రెండీ అమ్మాయి మోనాలసాను కోహినూర్ వజ్రంతో పోల్చుతున్నారు.





# క్రీడా పోటీలను సద్వినియోగం చేసుకోవాలి

## డిస్టిక్ లీగల్ సర్వీస్ అథారిటీ సెక్రటరీ ప్రసాద్

**కలంజ్యోతి, జగిత్యాల :** పట్టణంలోని స్వామి వివేకానంద మినీ స్టేడియంలో నెహ్రూ యువ కేంద్రం ఆధ్వర్యంలో జిల్లాస్థాయి క్రీడ పోటీలు నిర్వహించారు, ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా డిస్ట్రిక్ లీగల్ సర్వీసెస్ అథారిటీ సెక్రటరీ ప్రసాద్ పాల్గొన్ని స్వామి వివేకానంద చిత్రపటానికి పూలమాలవేసి జ్యోతి ప్రజ్వలన చేసి, క్రీడా పోటీలు ప్రారంభించారు. ఈ జిల్లా స్థాయి స్పోర్ట్స్ మీట్ కి సుమారు 200 మంది జగిత్యాల జిల్లా మండలాల నుండి క్రీడాకారులు పాల్గొన్నారు. ఈ క్రీడలు ఈరోజు మరియు రేపు జరగనున్నాయి. నిర్వాహకులు తెలిపారు. 25 తేదీన ఫైనల్స్ జరగనున్నాయని , గెలుపొందిన విజేత జట్టులకు 25 వ తెదిన బహుమతి ప్రధానోత్సవం జరుగనున్నాయని తెలిపారు. ఈ కార్యక్రమం లో చైల్డ్ మ్యారేజ్ ప్రాజెక్ట్ కో ఆర్డినేటర్ సైకాలజిస్ట్ పోలవేణి భూమేష్, నెహ్రూ యువకేంద్రం వాలంటీర్ మారం గణేష్, క్రీడకారులు పాల్గొన్నారు.



## మృతురాలి కుటుంబానికి

# బీజేపీ నేతల పరామర్శ

**కలంజ్యోతి, నర్సంపేట :** వరంగల్ జిల్లా బీజేపీ ఉపాధ్యక్షుడు రేసు శ్రీనివాస్ మాతృమూర్తి రేసు నర్సమ్మ ఇటీవల మృతిచెందింది. కాగా, మృతురాలి కుటుంబ సభ్యులనుబీజేపీ జిల్లా అధ్యక్షులు గంట రవికుమార్, జిల్లా ప్రధాన కార్యదర్శి రాణా ప్రతాప్ రెడ్డి, నాయకులు పరామర్శించారు. వారివెంట నర్సంపేట నియోజకవర్గ నాయకులు వడ్డేపల్లి నరసింహ రాములు, గుడిపూడి రాధాకృష్ణ, కట్ల రామచందర్ రెడ్డి , జిల్లా కౌన్సిల్ మెంబర్ గంగిడి మహేందర్ రెడ్డి, పొదిళ్ల రామచందర్, కౌన్సిలర్ రాజు, గూడూరు సందీప్ తదితరులు ఉన్నారు.

